క్లుప్తంగా

పైపులైన్ పనులు ప్రారంభం

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని చింతలాయిపల్లె గ్రామ పంచాయితీ మజరా గ్రామమైన రాఘవరాజుపల్లెలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పైపులైన్ పనులు ప్రారంభించారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి చొరవతో జల్‌జీవన్ మిషన్ పథకం కింద ఇంటింటికీ కుళాయి కనెక్షన్ ఇచ్చేందుకు రూ.20 లక్షలు మంజూరు అయ్యాయని గుర్విరెడ్డి చెప్పారు.

సదస్సు జయప్రదం చేయండి

డోన్ రూరల్ : పట్టణంలోని లక్ష్మి ఫంక్షన్ హాల్‌లో డిసెంబర్13న నిర్వహించనున్న డోన్ గొర్రెల, మేకల పెంపకందారుల రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని చేతి వృత్తిదారుల సమైఖ్య జిల్లా ఎం.రామోహ్మన్, సీపీఐ మండల కార్యదర్శి పులిశేఖర్‌లు పిలుపునిచ్చారు. స్థానిక నక్కిరామన్న భవనంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం ఆధ్వర్యంలో సదస్సు కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్, వరదరాజులు, రామేశ్వర సత్యమయ్య, బాలాజీ పాల్గొన్నారు.

దశలవారీగా కాలనీల అభివృద్ధికి చర్యలు

బేతంచెర్ల: నగర పంచాయతీలోని కాలనీలను దశలవారీగా అభివృద్ధి చేయడానికి చర్యలు చేపట్టినట్లు చైర్మన్ చలం రెడ్డి తెలిపారు. పట్టణంలోని ధరణి టౌన్ షిప్పులోని కాలనీల్లో సీసీ రోడ్ల ఏర్పాటుకు రూ. 40 లక్షలు మంజూరయ్యాయి. ఈ మేరకు సీసీ రోడ్లు ఏర్పాటులో భాగంగా మట్టి రోడ్డు చదును పనులు ప్రారంభవ కావడంతో మంగళవారం చైర్మన్ పరిశీలించారు. కంట్రాక్టర్, కాలనీవాసులతో చైర్మన్ చలం రెడ్డి చర్చించారు.

బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి

బనగానపల్లె రూరల్ : జీఈఆర్ గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ సర్వేలో భాగంగా మండలంలోని యాగంటిపల్లె జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం పద్మావతి, సీఆర్‌పీ సుధాకర్‌రావులు ఆ గ్రామంలో పర్యటించారు. బడి మధ్యలో మనివేసిన పిల్లలు, పాఠశాలకు వెళ్లకుండా లాంగ్ ఆఫ్‌సెంట్ ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి పాఠశాలకు పంపించాలని వారు సూచించారు. అలాగే ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న వసతి సౌకర్యాలను వివరించారు.

పాడి రైతులకు అందుబాటులో ఉండాలి

సంజామల: పాడి రైతులకు పశు వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి పశువులకు సరైన వైద్యం అందించాని పశుసంవర్ధక శాఖ సహాయ సంచాకులు మోహన్‌రావు సూచించారు. సంజామల ఏరియా వెటర్నరీ ఆసుపత్రిలో సంజామల, కొలిమిగుండ్ల మండలాల వైద్య సిబ్బందితో మంగళవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పశువు ఆరోగ్య కార్డు, పశు కిసాన్ క్రిడిట్ కార్డుపై అవగాన కల్పించి సద్వినియోగం చేసుకునే విధంగా చైతన్య పరచాలని సూచించారు. సకాలంలో గొర్రెలకు, మేకలకు పురుడు వ్యాధి టీకాలు వేయాలన్నారు. పశు వైద్యులు శివనాంద రెడ్డి, రమేష్, పద్మావతి పాల్గొన్నారు.

పాలు,పాల ఉత్పత్తులపై వర్క్ షాప్

బనగానపల్లె రూరల్ : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో పాలు, పాల ఉత్పత్తులపై మంగళవారం నిర్వహించిన వర్క్ షాపు ప్రిన్సిపాల్ డాక్టర్ స్వర్ణలతాదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాలతో తయారు చేసిన వివిధ రకాల ఉత్పత్తులను ప్రదర్శనగా ఉంచారు. పాల ఉత్పత్తులను ఏ విధంగా తయారు చేసుకోవాలనే విషయాలను అధ్యాపకులు వివరించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు బాబునాథ్, టీ సూర్యనారాయణరెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి. రామకృష్ణ, రవి కుమార్, కౌలస్యదేవి, వహీదా,రామన్న, నాగతిమ్మయ్య పాల్గొన్నారు.

నేడు కోవెలకుంట్లలో పల్లెకు పోదాం

కోవెలకుంట్ల: స్థానిక మేజర్ గ్రామ పంచాయతీలోని ఒకటవ సచివాలయ పరిధిలో బుధవారం పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈఓ గోపీనాథ్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అధికార బృందాలు గ్రామ సచివాలయ పరిధిలోని ఆయా కుటుంబాలను సందర్శించి ప్రభుత్వ పనితీరు, ప్రజలకు చేకూరిన లబ్ధిని వివరిస్తారన్నారు.

నేడు, రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

బేతంచెర్ల: డోన్ రహదారిలోని విద్యుత్ సబ్ స్టేషన్‌లో అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు పనుల్లో భాగంగా బుధ, గురువారం రెండురోజులపాటు కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీ మధు సూధన్ రెడ్డి తెలిపారు. హెచ్ కొట్టాల, బలపాలపల్లె, తవిసికొండ, కె.కొట్టాల గ్రామాలతో పాటు డోన్ రహదారిలోని పరిశ్రమలకు ఉదయం 10 నుంచి సాయంత్రం 5 :30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు. ఈగ్రామల్లో వ్యవసాయానికి సంబంధించి తెల్లవారుజామున 3 గంటల నుంచి 10 గంటల వరకు త్రీఫేస్ విద్యుత్ సరఫరా ఉంటుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పట్టణాలతో సమానంగా గ్రామాల అభివృద్ధి

- రూ.3.56 కోట్ల నాగమల్ల కుంట రహదారిని ప్రారంభించిన మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి
- వైఎస్సార్‌సీపీ శ్రేణులతో కలిసి కొత్తరోడ్డులో పాదయాత్ర


రూ.3.56 కోట్లతో నిర్మించిన నాగమళ్లకుంట రోడ్డును ప్రారంభించి పాదయాత్ర చేస్తున్న మంత్రి బుగ్గన

బేతంచెర్ల: మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం నెరవేరుస్తూ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సచివాలయ, వలంటీర్ వ్యవస్థలను తీసుకొచ్చి ప్రజలకు నేరుగా సేవలు అందజేస్తున్నారని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణాలతో సమానంగా పల్లెల అభివృద్ధికి సీఎం అంకితభావంతో కృషి చేస్తున్నారని, మారుమూల గ్రామాలకు సైతం రోడ్లను నిర్మిస్తున్నారని గుర్తు చేశారు. మండల పరిధిలోని రహిమానుపురం గ్రామం నుంచి నాగమళ్లకుంట గ్రామం వరకు రూ.3.56 కోట్లతో 5.20 కిలో మీటర్లు నిర్మించిన సీసీ రోడ్డు శిలాఫలకాన్ని మంగళవారం సర్పంచ్ ప్రమీలమ్మ, ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నాయకులు శ్రీనాథ్ రెడ్డి, బీరవోలు నాగేశ్వర్ రెడ్డి, రంగాపురం మాజీ సర్పంచ్ జగన్ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి ఆవిష్కరించారు. అనంతరం గ్రామస్తులు, వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి మంత్రి రహిమానుపురం గ్రామం నుంచి నాగమళ్లకుంట గ్రామం వరకు నూతనంగా వేసిన రోడ్డుపై పాదయాత్ర చేశారు. రహదారి వెంట ఆయా గ్రామాల నుంచి వచ్చిన ప్రజలను, రైతులను ఆప్యాయంగా పలకరిస్తూ, యోగ క్షేమాలు తెలుసుకుంటూ, సమస్యలు వింటూ మంత్రి పాదయాత్ర సాగింది. అనంతరం నాగమళ్ల కుంట గ్రామంలో రూ. 22 లక్షలతో 40వేల లీటర్ల సామర్థ్యంతో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకును ఆర్‌డబ్ల్యూఎస్ డీఓ రమేష్ కుమార్‌రెడ్డి, ఏఈ రాజ శేఖర్ రెడ్డి, గ్రామస్తుల ఆధ్వర్యంలో శిలాఫలకాన్ని ఆవిష్కరించిన మంత్రి తాగునీటి కుళాయిలను ప్రారంభించారు. నాగమళ్లకుంట ప్రజలతో ముచ్చటించిన మంత్రి గ్రామంలో నూతన వధువరులైన మహేష్, పావని దంపతులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో పీఐయూ డీఈఈ రామేష్ కుమార్ రెడ్డి, పీఆర్ఐ డీఈఈ నాగిరెడ్డి, తహసీల్దార్ నరేంద్రనాథ్ రెడ్డి, ఉర్దూ అకాడమీ స్టేట్ డైరక్టర్ ముర్తుజావలీ, వాల్మీకి ఫెడరేషన్ డైరక్టర్ మురళీ, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, మద్దిలేటి స్వామి చైర్మన్ రామచంద్రుడు, వైఎస్సార్‌సీపీ పట్టణ, మండల కన్వీనర్లు తిరుమలేశ్వర్‌రెడ్డి, ఖాజా, వైఎస్సార్‌సీపీ నాయకులు గూని నాగరాజు, భరత్ కుమార్ రెడ్డి, సూరి, క్రిష్టారెడ్డి, గోపాలు, జయరామిరెడ్డి, దస్తగిరి, బుగ్గన కుమార్‌రెడ్డి, శేఖరయ్య, నాగిరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, ఇబ్రహీమ్, తిమోతి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు వెంకటేశ్వర్లు, వేణుగోపాల్ రెడ్డి, గుమ్మగాల్ల రాజు, యుగంధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి భవన నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి బుగ్గన

మండల పరిధిలోని హెచ్ కొట్టాల గ్రామ సమీపాన డోన్ రహదారిలో రూ.2 కోట్లతో నిర్మిస్తున్న వాల్మీకి భవన నిర్మాణ పనులను మంగళవారం మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పరిశీలించారు. భవనం మ్యాప్‌ను పరిశీలించి పనులు శరవేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే స్లాబ్ లెవల్ వరకు నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో పనులు నాణ్యతగా చేపట్టాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ నరేంద్రనాథ్‌రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలంరెడ్డి, ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, వాల్మీకి ఫెడరేషన్ డైరక్టర్ మురళీ, ఉర్దూ అకాడమీ స్టేట్ డైరక్టర్ ముర్తుజావలి, వాల్మీకి సంఘం నాయకులు ఆకుల రమణ, రాముడు,హరి, రంగనాయకులు, వెంకట్రాముడు పాల్గొన్నారు.

మీ ఆశీర్వాదంతోనే మంత్రిని అయ్యా...

మీ ఆశీర్వాదంతోనే నేడు మంత్రిని అయ్యాయని, డోన్‌ను మోడల్ నియోజవకర్గంగా తీర్చిదిద్దేందుకు అంకితభావంతో కృషి చేస్తున్నానని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి స్పష్టం చేశారు. పాదయాత్ర అనంతరం ప్రజలను ఉద్దేశించి మంత్రి మాట్లాడారు. డోన్ నియోజకవర్గ ప్రజల అభిమానం మరువలేనిదని, ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతానన్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గంలోని పట్టణాలతోపాటు గ్రామాల్లోనూ మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. ప్రత్యేకించి ఏళ్లతరబడి కనీసం మరమ్మతులకు నోచుకోని రోడ్లను అభివృద్ధి చేస్తున్నామని గుర్తు చేశారు. అదేవిధంగా నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామన్నారు. రూ. 350 కోట్లతో గోరుకల్లు రిజర్వాయర్ నుంచి నియోజకవర్గంలోని డోన్, ప్యాపిలి, బేతంచెర్ల మండలంలో ప్రతి ఇంటికీ శుద్ధమైన నీరు సరఫరా చేసేందుకు చేపట్టిన పనులు చివరి దశకు చేరాయన్నారు. సంక్రాంతికి నీటి సరఫరా ప్రక్రియ ప్రారంభమవుతుందని, భవిష్యత్‌లో నీటి ఎద్దడి అనే మాటే లేకుండా చర్యలు చేపట్టామని తెలిపారు. ఇప్పటికే నియోజవర్గం వ్యాప్తంగా77 ఓవర్ హెడ్ ట్యాంకులను నిర్మించినట్లు తెలిపారు. విద్య, వైద్య రంగాలతో పాటు ప్రతి గ్రామానికి రహదారుల ఏర్పాటు చేసి గ్రామాల పురోభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. సమర్థవంతమైన పాలన, సంక్షేమ పథకాల అమలు కోసం ఎన్నికలు ఎప్పుడూ వచ్చినా వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలని మంత్రి ప్రజలను కోరారు.


ట్యాంక్ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి బుగ్గన

టైలర్లను ముంచిన టైలర్ గోవిందరెడ్డి !

డోన్ టౌన్ : మాకు మేలు చేస్తాడని నమ్మి నాయకున్ని చేస్తే... టీడీపీ నాయకుడు, టైలర్ గోవిందరెడ్డి కోటీశ్వరుడు అయ్యాడని... మమ్మలను ముంచి బిచ్చగాళ్లను చేసాడని టైలర్ల సంఘం నాయకులు, సభ్యులు విమర్శించారు. పాత బస్టాండ్‌లోని సమైఖ్యాంధ్ర కట్ట వద్ద మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో టైలర్ల సంక్షేమ సంఘం అధ్యక్ష,కార్యదర్శులు ఆలా మల్లికార్జున, ఇస్మాయిల్, ఉపాధ్యక్షులు రాఘవేంద్ర, రహిమాన్, కోశాధికారి లల్లీరావు, పలువురు సభ్యులు టైలర్ గోవిందరెడ్డిపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. టైలర్లకు ఇచ్చిన స్థలాలను, చనిపోయిన వారి స్థలాలను తక్కువ రేటుకు కోనుగోలు చేసి అధిక రేట్లకు ఇతరులకు విక్రయించాడని, వారికి మేలు చేయడానికి టిడ్కో ఇళ్లలో బినామీ పేర్లను చేర్చి మరలా టిడ్కో గృహాలు మంజూరుకు ఒక్కోరి వద్ద నుంచి రూ. లక్ష వసూళ్లు చేశారని ఆరోపించారు. వీరికి గృహాలు కేటాయించడానికి కోర్టుకు వెళ్లి నిజమైన టైలర్లకు టిడ్కో గృహాలు కేటాయించకుండా కోర్టుకెళ్లి అడ్డుకోవడం సమంజసం కాదన్నారు. టీడీపీ పెద్దలు చెప్పిన మాట విని టైలర్లను రోడ్డున పడేసాడని, మాకు పార్టీలతో సంబంధం లేదని, టైలర్లకు టిడ్కో గృహాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇతరులను చీటింగ్ చేసి ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ, తదితర కేసుల్లో గోవింద రెడ్డి రిమాండ్‌కు వెళ్లగా ఆయన భార్య తన భర్త నిర్దోషి అని, మా ఇంటిపై టైలర్లు దాడి చేశారని ఆరోపణలు చేయడం న్యాయం కాదన్నారు.

ధూప దీప నైవేద్యానికి విరాళం

బనగానపల్లె రూరల్ : మండలంలోని పలుకూరు గ్రామంలోని శ్రీ వీర భద్రస్వామి ఆలయంలో ధూపదీప నైద్యానికి అదే గ్రామానికి చెందిన బ్రహ్మయ్య ఆచారి రూ.5వేల విరాళాన్ని ఆలయ అర్చకులు భాస్కరయ్యకు మంగళవారం అందజేశారు. స్వామివారిపై భక్తితో బ్రహ్మయ్య ఆచారి విరాళాన్ని డిపాజిట్ రూపంలో అందజేసినట్లు అర్చకులు తెలిపారు.

మేలు చేసిన ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి


సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు, అధికారులు


కానాల గ్రామ సచివాలయంలో సంక్షేమ డిస్‌ప్లే బోర్డ్‌ను ఆవిష్కరిస్తున్న గుండం సూర్య ప్రకాష్ రెడ్డి

కోవెలకుంట్ల: నాలుగున్నరేళ్లలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి అందరి మేలు కోరిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని మరలా ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బీవీ నాగార్జునరెడ్డి అన్నారు. కోవెలకుంట్ల మండలం సౌదరదిన్నె గ్రామ సచివాలయ పరిధిలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించి పార్టీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో కోవెలకుంట్ల మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణ రెడ్డి, గ్రామ సచివాలయ మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, సర్పంచ్‌లు మధుసూదన్‌రెడ్డి, బాలమద్దిలేటి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు అమడాల శంకరయ్య, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

అవుకు: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి ఏం చేసిందో అదే చెప్పండని అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి వలంటీర్లకు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని రామాపురం-1 గ్రామసచివాలయ పరిధిలో ఎంపీడీఓ వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో పల్లెకు పోదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ సచివాలయ పరిధిలోని ప్రజలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా జరిగిన అభివృద్ధి వివరాల బోర్డును కాటసాని తిరుపాల్ రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ తల్లం సుబ్రహ్మణ్యం, వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటసుబ్బారెడ్డి, రాము తదితరులు పాల్గొన్నారు.

సంజామల: పార్టీలు, కులమతాలకు అతీతంగా అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందజేసిన ఘతన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ గుండం సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కానాల గ్రామ సచివాలయంలో పల్లెకు పోదాం, వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ అభివృద్ధి డిస్‌ప్లే బోర్డ్‌ను ఎంపీడీఓ నాగకుమార్, తదితర అధికారులతో కలసి గుండం ఆవిష్కరించారు. కానాల గ్రామానికి రూ.24.87 కోట్లు ప్రభుత్వం నుంచి సాయం అందిందని ఈ సందర్భంగా గుండం సూర్యప్రకాష్‌రెడ్డి గుర్తు చేశారు. అనంతరం పార్టీ జెండాను వైఎస్సార్‌సీపీ నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ దారెడ్డి సుధాకర్ రెడ్డి, సర్పంచ్ పెద్దపెద్దయ్య, వైఎస్సార్ నాయకులు గూడాల చంద్ర శేఖర్ రెడ్డి,గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.


బనగానపల్లె : సీఎం వైఎస్ జగన్ పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నట్లు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని సచివాలయం-3లో సర్పంచ్ ఈసారి యల్లమ్మ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సంక్షేమ పథకాల ఫ్లెక్సీ, వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు అబ్దుల్‌ఫైజ్, వార్డు సభ్యులు సురేష్, యూనుస్, గౌండవలి, రహీమాన్, ఖాజా మహమ్మద్ హుస్సేన్ మాబాషా తదితరులు పాల్గొన్నారు.


రామాపురంలో సంక్షేమ బోర్డును ఆవిష్కరించిన కాటసాని తిరుపాల్ రెడ్డి


బనగానపల్లె సచివాలయం-3లో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

నెరవేరనున్న రైతన్నల ఏళ్లనాటి కల

- రేపు అవుకు రెండవ టన్నెల్‌ను ప్రారంభించనున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి


పైలాన్ వద్ద ఏర్పాటు చేసిన వ్యూ పాయింట్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

అవుకు: రైతులు, ప్రజల ఏళ్లనాటి కల రెండురోజుల్లో నెరవేరనుందని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ నెల 30వ తేదీన అవుకు రెండవ టన్నెల్ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రారంభించనున్న నేపథ్యంలో మంగళవారం ఎమ్మెల్యే ఏర్పాట్లను పరిశీలించారు. హెలీప్యాడ్, టన్నెల్ వరకు రోడ్డు పరిస్థితి, టన్నెల్ వద్ద నిర్మిస్తున్న పైలాన్, టన్నెల్‌ను తిలకించేందుకు ఏర్పాటు చేస్తున్న వ్యూ పాయింట్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి వివరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాయలసీమ జిల్లాలను సస్యశ్యామలం చేసేందుకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 2007లో జలయజ్ఞం పథకం ద్వారా అవుకులో ట్విన్ టన్నెల్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. తండ్రి బాటలో తనయుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి టన్నెల్‌ను ప్రారంభించి 20వేల క్యూసెక్కుల నీటిని టన్నెల్స్ ద్వారా అవుకు రిజర్వాయర్‌లోకి విడుదల చేయనున్నారని తెలిపారు. దీంతో రాయలసీమ జిల్లాల్లో లక్షల ఎకరాలకు సాగునీరు, తాగునీరు అందబోతోందన్నారు. అదేవిధంగా తండి ఆశయాలకు అనుగుణంగా మరో అడుగు ముందుకు వేసి మరో 10వేల క్యూసెక్కుల నీటిని అవుకు రిజర్వాయర్‌లోకి తరలించేందుకు మూడవ టన్నెల్ నిర్మాణానికి పనులు చేపట్టాలని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎస్సార్బీసీ, ఆర్ అండ్ బీ ఈఈలు సురేష్ బాబు, శ్రీధర్ రెడ్డి, ప్రాజెక్ట్ జనరల్ మేనేజర్ శ్రీహరి, వైఎస్సార్‌సీపీ అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, గుండం సూర్య ప్రకాశ్ రెడ్డి, బండి బ్రహ్మానంద రెడ్డి, కాపులపల్లె మహేష్, అంబటి రవి తదితరులు పాల్గొన్నారు.

నరసింహస్వామి ఆలయ బ్రిడ్జి నిర్మాణానికి కృషి

అవుకు: కదిరి లక్ష్మీ నరసింహా స్వామి ఆలయానికి వెళ్లేందుకు బ్రిడ్జి ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని మెట్టుపల్లె గ్రామానికి 5 కిలోమీటర్ల దూరంలో ఎర్రమల కొండల్లో వెలసిన కదిరి లక్ష్మీ నరసింహాస్వామి ఆలయాన్ని మంగళవారం ఎమ్మెల్యే కాటసాని సందర్శించారు. ఈ సందర్భంగా మెట్టుపల్లె, కోనాపురం, రామవరం గ్రామస్తులు ఎమ్మెల్యేను కలిశారు. ఏ కాలంలోనైనా కోనేటిలో భక్తులకు నీరు అందుబాటులో ఉండడం అతి పురాతనమైన ఈ ఆలయం ప్రత్యేకత అని వారు ఎమ్మెల్యేకు వివరించారు. అవుకు మండలంలో ఎన్నో వందల కుటుంబాలకు స్వామివారు ఇంటి దేవుడి అని గుర్తు చేశారు. ఎస్సార్బీసీ కాలువ నిర్మాణం అనంతరం ఇక్కడ బ్రిడ్జి నిర్మించారని, అయితే 2007 గాలేరు నగరి సుజల స్రవంతి కాలువ నిర్మాణాలు చేపట్టారన్నారు. తాము ఆలయానికి వెళ్లేందుకు బ్రిడ్జి నిర్మించాలని కోరగా పనులు పూర్తయ్యాకా చేపడుతామని ఇచ్చిన హామీని విస్మరించారన్నారు. ప్రస్తుతం ఆలయానికి వెళ్లేందుకు ఇబ్బందిగా మారిందన్నారు. అదేవిధంగా ఎస్సార్బీసీ కాలువ 11ఏ స్లూయూస్‌కు సంబంధించిన కాలువ పనులు 75శాతం మాత్రమే పూర్తయ్యాయని, పూర్తి చేయించాలని కోరారు. అలాగే ఎస్సార్బీసీ ప్రధాన కాలువ మలుపు వద్ద ఎన్నోసార్లు గండి పడి తీవ్ర నష్టాలు జరుగుతన్నాయన్నారు. అలాగే రామవరం నుంచి చెర్లకొత్తూరుకు బీటీ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ అనుమతులు ఇవ్వకపోవడంతో పనులు ప్రారంభం కాలేదని ఎమ్మెల్యేకు వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే 30న సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, గుండం సూర్య ప్రకాశ్ రెడ్డి, బండి బ్రహ్మానంద రెడ్డి, మూరబోయిన మనోహర్, ఈశ్వరరెడ్డి, వీరారెడ్డి, కాపులపల్లె మహేష్, అంబట రవి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు


ఆర్ కొత్తపల్లె గ్రామంలో సంక్షేమం, అభివృద్ధి బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న జాకీర్ హుస్సేన్


సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

బేతంచెర్ల: సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు వర్తింపజేస్తూ న్యాయం చేస్తున్నారని నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఆర్ కొత్తపల్లె గ్రామంలో పల్లెకు పోదాం, ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం ఇన్‌చార్జి ఎంపీడీఓ దస్తగిరి బాబు, ఈఓ ఆర్డీ వెంకట రంగ నాయక్, సర్పంచ్ మహాలక్ష్మి, ఎంపీటీసీ మునేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆర్ కొత్తపల్లె, ఆర్ బుక్కాపురం గ్రామల్లో ప్రభుత్వ పథకాల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రజలకు చేకూరి రూ. 19.21 కోట్ల వివరాల బోర్డును నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలోపంచాయతీ కార్యదర్శి హరిత, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వర్‌రెడ్డి, నాయకులు గూని నాగరాజు, బలరాముడు, రమణ, ఎద్దులన్న, సురేష్ పాల్గొన్నారు.

డోన్ టౌన్ : పేద ప్రజల సుస్థిర అభివృద్ధి మళ్లీ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సీఎం కావాలని మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్ అన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలోని 1, 2, 32 వార్డులకు కలిపి 2వ సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత సీఎం జగనన్నకే దక్కిందన్నారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ కురుకుంద హరి, కౌన్సిలర్ దారా హరినాథ్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు వంశీకృష్ణ, కుళ్లాయప్ప, మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్యాపిలి: సమర్థవంతంగా సంక్షేమ పథకాలు అమలు చేయడం సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే సాధ్యమని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు బొర్రా మల్లికార్జునరెడ్డి, రాచర్ల సర్పంచ్ ఆసియా బేగం అన్నారు. మండల పరిధిలోని రాచర్లలో మంగళవారం పల్లెకు పోదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సంక్షేమ పథకాలకు సంబంధించిన బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు దివాకర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, నారాయణరెడ్డి, రసూల్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు

బనగానపల్లె రూరల్ : మండలంలోని నందివర్గం పోలీసు స్టేషన్ పరిధిలోని పలుకూరు గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులపై బెదిరింపుల కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామాంజనేయరెడ్డి మంగళవారం తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు కొత్తపేట కాలనీలో మంచినీటి పైప్‌లైన్ ఏర్పాటుకు జేసీబీతో పనులు చేయిస్తుండగా గగ్గర వెంకటరమణ, గగ్గర అరుణ్‌కుమార్ దౌర్జన్యంగా అడ్డుకున్నారన్నారు. ఇంకోసారి పైప్‌లైన్ పనులు అంటే బాగుండదని దుర్భాషలాడారని, మీ అంతు చూస్తామని బెదిరింపులకు పాల్పడినట్లు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు ఫిర్యాదు చేశాడని ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు గగ్గర వెంకటరమణ, గగ్గర అరుణ్‌కుమార్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

రైలునుంచి జారిపడి వ్యక్తికి గాయాలు

డోన్ రూరల్ : మండల పరిధిలోని మల్యాల గ్రామం వద్ద రైలు నుంచి జారిపడి వ్యక్తి గాయాలు అయినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. గంటూరు జిల్లా, గురజాల మండలం, గోకులపాడు గ్రామానికి చెందిన ఎస్.నరేష్ రైలు నుంచి ప్రమాదవశాత్తూ జారిపడి తీవ్రంగా గాయపడ్డారన్నారు. హిందుపురంలో బొగ్గుపనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. అయితే సోమవారం వారి బంధువుల చూడటానికి కోడుమూరు వచ్చి తిరిగి హిందుపురం పోతుండగా రాత్రి ఈ ప్రమాదం జరిగిందన్నారు. మంగళవారం ఉదయం రైల్వే కీమాన్ కింద పడిన వ్యక్తిని గమనించి రైల్వే పోలీసులకు సమాచారం ఇచ్చారన్నారు. డోన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించామని, మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించామని వివరించారు. బంధువులకు సమాచారం అందించడం జరిగిందన్నారు.

టెక్స్‌టైల్స్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తాం

ప్యాపిలి: పట్టణంలోని స్థానిక పట్టు పరిశ్రమ భవనంలో రూ. 8 లక్షలతో ఏర్పాటు చేస్తున్న టెక్స్‌టైల్స్ శిక్షణ కేంద్రాన్ని మరో పది రోజుల్లో ప్రారంభిస్తామని సీడ్యాప్ సీఈఓ శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం ఆయన టెక్స్‌టైల్స్ శిక్షణ కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. స్థానిక మహిళలకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశ్యంతో మంత్రి ప్రత్యేక చొరవతో శిక్షణ కేంద్రాన్ని మంజూరు చేశారని తెలిపారు. ప్రతి బ్యాచ్‌లో 30 మంది మహిళలకు శిక్షణ ఇవ్వడంతో పాటు వారు తయారు చేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న టెక్స్‌టైల్స్ శిక్షణ కేంద్రం స్థానిక మహిళలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సీడ్యాప్ డీఎస్‌డీఓ ప్రతాప్ రెడ్డి, జేడీఎం కిరణ్, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు బోరెడ్డి రాము, ఉప సర్పంచ్ గడ్డం భువనేశ్వర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బొర్రా మల్లికార్జునరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు రాజా మురళీకృష్ణ, కమతం భాస్కర్ రెడ్డి, పోదొడ్డి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలకు దరఖాస్తు చేసుకోండి

ప్యాపిలి: రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలకు ఆసక్తి ఉన్న క్రీడాకారులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ ఫజుల్ రహిమాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సచివాలయ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు క్రికెట్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్ తదితర క్రీడలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు. 15 సంవత్సరాలు పైబడిన యువతీయువకులు ఎవరైనా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఎంపికైన క్రీడాకారులు డిసెంబర్ 15 నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి 3 వ తేదీ వరకు నిర్వహించే ఈ క్రీడా పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందన్నారు.

బేతంచెర్ల: ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలకు 15 సంవత్సరాల పైబడిన మహిళలు, పురుషులు నమోదు చేసుకోవాలని కమిషనర్ రమేష్ బాబు తెలిపారు. ఆయా కాలనీల్లో క్రికెట్, కబడ్డీ, కోకో, వాలీబాల్, బ్యాడ్మింటన్ డబుల్స్ ఆడే క్రీడాకారులు డిసెంబర్ 13 వరకు సమీప గ్రామ సచివాలయాలు, లేదా 1902 కాల్‌చేసి పేరు నమోదు చేసుకోవాలన్నారు. వలంటీర్లు, ప్రభుత్వ ఉద్యోగులకు ప్రవేశం లేదన్నారు. ఒక్కో క్రీడాకారుడు రెండు క్రీడలో పాల్గొనవచ్చన్నారు.

కొలిమిగుండ్ల: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను విజయవంతం చేద్దామని ఎంపీడీఓ సాయికృష్ణ పేర్కొన్నా రు. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందు కు క్రికెట్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తుందని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో డిసెంబర్ 15నుంచి మొదలవుతాయన్నారు. క్రీడాకారులు పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని సూచించారు.

బనగానపల్లెకు చేరిన పాదయాత్ర


బసవరావు పాదయాత్ర బృందంతో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె : రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ 175 స్థానాలు కై వసం చేసుకోవాలని కోరుతూ మాజీ ఎస్సీ కమిషన్ సభ్యులు బసవరావు బృందం పాదయాత్ర చేపట్టింది. వైఎస్సార్ జిల్లా ఇడుపుల పాయ నుంచి ఇచ్ఛాపురం వరకు కొనసాగే పాదయాత్ర మంగళవారం బనగానపల్లె చేరుకుంది. ఈ సందర్భంగా బసవరావు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పాదయాత్ర చేపట్టిన బసవరావుతోపాటు సభ్యులకు ఎమ్మెల్యే కాటసాని అభినందనలు తెలిపారు. విజయవంతంగా పాదయాత్ర కొనసాగించాలని, ప్రజలకు ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ చైతన్య పరచాలని సూచించారు. అనంతరం పాదయాత్ర బృందం సభ్యులు కైప, అప్పలాపురం, టంగుటూరు, రాయపాడు మీదుగా నంద్యాలకు బయలుదేరారు. ఆయా గ్రామాలలో ప్రజల నుంచి అపూర్వ స్వాగతం లభిస్తుందని ఈ సందర్భంగా బసవరావు తెలిపారు. ఈయన వెంట ఇసాక్, సుంకన్న విజయ్, పరిశుద్ధరావు తదితరులు ఉన్నారు.